



నవభూమి

పాలమూరు

అనుబంధం

21 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


### గత పది సంవత్సరాలలో వ్యవస్థ మొత్తం

# ధ్వంసం చేశారు

- ప్రభుత్వ పథకాలాన్ని ప్రజలందరికీ చేరేలాగా చర్యలు తీసుకోవాలి
- గ్రామ కార్యదర్శి ఎంపిడిఓపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- మీకందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి మార్చి 20(నవభూమి ప్రతినిధి):** గత పది సంవత్సరాలలో గ్రామాలను ధ్వంసం చేశారని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి బండరాయిపాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం, హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కొంకలపల్లి ఆర్ అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు. గతంలో ఆర్ అండ్ ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు కోటి లక్షల రూపాయలు స్థలమెచ్చిన ప్రజలకు వేశామని తెలిపారు. ఇవే కాకుండా నూతన గ్రామాలలో రోడ్స్ విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు.అధికారంలోకి వచ్చిన అనాతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని, వీటితోపాటు రేవెల్లి ఏదుల రోడ్డు, తీగలపల్లి, నాగపూర్ రోడ్డు రేవెల్లి ఏదుల రోడ్డు, తీగలపల్లి నాగపూర్ రోడ్డు 31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు.వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే ప్రారంభిస్తామని తెలిపారు. గత పదేళ్లలో గ్రామీణ వ్యవస్థను వ్యవస్థను పాలకులు ధ్వంసం చేశారని ఒక్కొక్కటిగా ఇప్పుడు సరి చేస్తున్నామని, మీకు న్యాయం చేసే బాధ్యత మీ బిడ్డ ఎమ్మెల్యేదే అని అన్నారు. ఇవే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ సరపర, 500 రూపాయలకే సిలిండర్, అమ్మ ఆదర్శ పాఠశాలలను మహిళలకు 100 ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్స్ వంటి వాటితో ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే రేపు మీ గ్రామానికే ఎంపీడీవో వస్తారని, మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలుంటే 15, 20 రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు. ఎవరి మాటలు నమ్మవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అందరి ఆశీర్వాదం మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూలీల సంఖ్య పెంచాలి



**గద్వాల, మార్చి 19 (ఆంధ్రజ్యోతి):** ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని కలెక్టర్ బీఎం సంతోష్ సూ చించారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని తాటికుంట, పెద్దొడ్డి, మల్దకల్, అమరవాయి, గద్వాల మండలం కుర్వపల్లి గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. పెద్దొడ్డి గ్రామం లో ఉపాధి హామీ పనుల వద్దకు వాహనా లు వెళ్లే సౌకర్యం లేకపోవడంతో బైక్‌పై వెళ్లాడు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి అప్‌డేట్ లేక పోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ పనికి సంబంధించిన రికార్డులతో పాటు మస్టర్లను, కూలీల జాబ్‌కార్డులను అప్‌డేట్ చేసి ఉంచాల ని సూచించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నం దున ఉదయం వేళల్లో పనులు పూర్తి చేసుకోవాల న్నారు. నర్సరీలను పరిశీలించి మొక్కలకు ప్రతీ రోజు నీరు పోయాలని సూచించారు. తాగునీటి పైపులు లీకేజీలు లేకుండా చూడాలని, రోడ్ల వెంట మురుగునీరు నిల్వ ఉండొద్దని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అమరవాయి గ్రామంలో ఉపాధి పథకం ద్వారా వేస్తున్న సీసీ రోడ్లను పరిశీలించారు.

### కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ రోదనలకు

# బాధ్యులు ఎవ్వరు?



## జూరాల లెఫ్ట్ కెనాల్ నీటిని విడుదల చేయాలి

### బిజెపి మండలం అధ్యక్షుడు నాగరాజు యాదవ్

### పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు క్రాంతి నాయుడు



**పెబ్బేరు మర్చి 20 నవభూమి:** భారతీయ జనతా బిజెపి రూరల్ మండలం అధ్యక్షుడు నాగరాజు యాదవ్ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు క్రాంతి నాయుడు ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సాగు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూరాల లెఫ్ట్ కెనాల్ నీటిని విడుదల చేయాలని కార్యనిర్వాహక ఇంజనీర్ ఈఈ జగన్మోహన్ రెడ్డి, బీమా నీటిపారుదల ప్రాజెక్టు ద్వారా శంకర సముద్రం ప్యాకేజీ 27, రంగసముద్రం ప్యాకేజ్ 15 కి పూర్తిస్థాయిలో వాటర్ స్టోరేజ్ చేయాలని, కెనాల్ వెంట కంచ నిర్మూలన, పూడికతీతను వేగవంతం చేపట్టాలని డి ఈ కి వినతి పత్రం సమర్పించి సమస్యను వేగవంతంగా పరిష్కరించాలని ఈఈ తో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని వేమారెడ్డి, బిజెపి వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నరసింహనాయుడు, ఓబీసీ మోర్చా, జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, విద్య సెల్ జిల్లా కన్వీనర్ నరసింహనాయుడు, తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక

### జనని ఆసుపత్రి యజమాని డాక్టర్ జయచంద్రరెడ్డి





**వనపర్తి మార్చి 20(నవభూమి ప్రతినిధి):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని జనని ఆసుపత్రి యజమాని డాక్టర్ జయచంద్రరెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని జనని ఆసుపత్రి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక రెడ్డి, కాశి రెడ్డి, మస్తాన్ రెడ్డి, మైనార్టీ నాయకులు మౌలానా ఇబ్రహీం, బురన్,ఆర్బాబ్,అతీఖ్ పాషా, సందని, అసద్,మెయిన్, షబ్బీర్,తద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ రోదనలకు

# బాధ్యులు ఎవ్వరు?

- ఎన్ని రోజులు పేద మధ్యతరగతి కుటుంబాలు అవస్థలు పడాలి?
- ఆసుపత్రి తీరు మారదా?... ఇంకా ఎన్నేళ్లు డాక్టర్ల కొనసాగింపు?
- ఆసుపత్రి నిర్వహణ పై మండిపడ్డ మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్
- డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలి తల్లోజు ఆచారి



**కల్వకుర్తి,మార్చ్ 19,నవభూమి:-** ఆ నిండు చూళాలు కన్న కళలు ఎంత సేపు నిలువలేదు.. నవమాసాలు మోసి మనస్ఫూర్తిగా చూసిముద్దాడాలన్న స్వప్నం ఆడి ఆశలు అయ్యాయి... బాబు పుట్టాడు అన్నప్పుడు ఆ పురిటినొప్పులను సైతం లెక్కచేయకుండ ఆ బాలింత ముసిముసినవ్వులు నవ్వింది... ఆ నవ్వు గంటన్నరలోపే గాలిలో కలిసిపోయిన హృదయవిషాదకరమైన సంఘటన కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎముక నందిని (25), మూడవ కాన్పుకోసం సోమవారం ఉదయం ఆశవర్కర్ సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. మొదటగా ఆమెకు ఉదయం 11:30 గంటల సమయంలో సిజేరియన్ ఆపరేషన్ చేసి, మగబిడ్డకు పురుడు పోశారు. ఆ తర్వా త బిడ్డ ఎడవడం లేదంటూ,హైదరాబాదులోని నిలోఫర్ ఆసుపత్రికి వెళ్లాలని సూచించి,చేతులు దులుపుకున్నారు.నిమిషాల వ్యవధిలోనే అంబులెన్స్ మాట్లాడి హైదరాబాద్ తీసుకెళ్తాండగా తుక్కుగూడ వెళ్లగానే మార్గమద్యంలో కన్నుమూశాడు. అంతకు ముందు పదినిమిషాల పాటు అంబులెన్స్ డ్రైవర్ పెట్రోల్ పోసుకోవడంలో ఆలస్యం చేయడం జరిగింది.రెండవ ఆపరేషన్ లో బిడ్డ క్షేమం.. తల్లి మృతి మొదట ఉదయం 11 గంటలకు చేసిన సిజేరియస్ ఆపరేషన్లో మగబిడ్డ చనిపోగా, రెండవ సారి 12 గంటల సమమంలో చేసిన ఆపరేషన్ లో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్యామల (23), చనిపోతానని ఊహించలేకపోయింది. ఆపరేషన్ గదిలోకి వెళ్లే వరకు ఆ తల్లి బంధువులు, స్నేహితులతో మాట్లాడింది. ఆపరేషన్ గదిలోకి వెళ్లేముందు అమ్మ వెళ్లివస్తా అన్నమాటలు చివరి మాటలు అయ్యాయి. ఆపరేషన్ చేసిన వైద్యులు ఆడబిడ్డకు పురుడుపోశారు.. కానీ తల్లిని కాపాడలేకపోయారు.అధిక రక్తస్రావం అవుతుండడంతో, ఆసుపత్రిలో బెడ్ పై పడుకోబెట్టారు.రక్తస్రావం అవుతుందని.... బంధువులు,ఆసుపత్రి నర్సులకు తెలియజేసిన వారు స్పందించలేదు. చివరవకు వారు ఆగ్రహించడంతో హైదరాబాద్ జడ్జిఖాన ఆసుపత్రికి వెళ్లాలి అని చెప్పవడంతో వారికి ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్ రాలేదు. అరగంట సమయం వృథా చేశారు.చివరకు అంబులెన్స్లో తీ సుకెళ్తుండగా మార్గమద్యంలో ఈ తల్లి బిడ్డను చూడకుండానే మృత్యువులోకి వెళ్లింది. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే రోజు ఒక నవజాతి శిశువు మృతి చెందడం,ఆ తర్వాత బాలింత మృతి చెందడంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఉలికిపాటుకు గురైయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రుల పై నమ్మకం కోల్పోవాల్సి వస్తోంది.డాక్టర్ల నిర్లక్ష్యంపై మండివడ్డ మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ పేదల ఆరోగ్యం, ఆసుపత్రుల నిర్వహణ కోసం లక్షల రూపాయలు కేటాయిస్తే, డాక్టర్లు,సిబ్బంది ఎవరికి సేవలు అందించాడకుండ ఇష్టానుసారంగా వ్యవహారిస్తున్నారని మాజీ మంత్రి చిత్తరంజన్దాస్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాతి శిశువు, పచ్చి బాలింత చనిపోయిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరులత సమావేశంలోమాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ డాక్టర్లు పేదలకు వైద్య సేవలు అందించడం ఆసుపత్రులు పెట్టుకొని ప్రైవేట్ వైపు మొగ్గుచూపుతున్నారని ఆయన దుయ్యబట్టారు. వారి సొంత ఆసుపత్రులకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులను భ్రష్టు పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. డాక్టర్ల నిర్లక్ష్యంతోనే ఇద్దరు మృతి చెందారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎం.పి మల్లురవి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదారం రాజనర్సింహ్మాకు తెలియపరుస్తానని ఆయన అన్నారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత ఉండడం, డాక్టర్లు పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. ఇలా




ఉంటే పేదలకు ప్రభుత్వంపై నమ్మకం పోతుందన్నారు. మరోమారి ఇలాంటి సంఘటనలు జరుగకుండ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆసుపత్రి ముందు మృతి చెందిన బాలింత కుటుంబ సభ్యుల ధర్నా ఆసుపత్రి ముందు మృతి చెందిన బాలింత శ్యామల కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది సకాలంలో స్పందించక పోవడంతోనే బాలింత మృతి చెందిందంటూ మృతి రాలి బంధువులు, భర్త ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ధర్నాను భగ్నం చేసే క్రమంలో వారు మహబూబ్ నగర్ చౌరస్తాకు వచ్చి,ధర్నా చేశారు.దీంతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్పందించి మృతురాలి భర్తకు ఉద్యోగం, పిల్లల చదువుకు భరోసా ఇవ్వడంతో పాటు అంత్యక్రియలకు 30 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు.లిముమ్మాటికి ప్రభుత్వ హత్యే... టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయగౌడ్ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన రెండు మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని టీఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు విజయగౌడ్ అన్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం, సిబ్బంది వైఫల్యం మూలంగానే నవజాతి శిశువు, పచ్చి బాలింత మృతి చెందడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు సేవలు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.



# కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయం

### బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టిన ప్రభుత్వం

### పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలకుంట రాజు



వీపనగండ్ల మండలం మార్చ్ 20 **నవభూమి:** ఎన్నో దశాబ్దాల కాలం నుంచి రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా విద్యా ఉద్యోగ పరంగా అన్ని రంగాల్లో అంచవేతకు గురైన బీసీల లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపడం తెలంగాణ రాష్ట్ర బీసీలకు ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలకుంట రాజు గతంలో పరిపాలించిన టిడిపి, టిఆర్ఎస్ పార్టీలో బీసీలను అణచివేతకు గురిచేశాయని ఆయన అన్నారు, గతంలో ఉన్న 29 శాతం రిజర్వేషన్ ఏకంగా 42 శాతం పెంచుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యోగ విద్యా ఉపాధి రంగాలలో బీసీలు నష్టపోకుండా లాభపడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తో పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిందని ఇది శుభ పరిణామం అని అన్నారు, రాష్ట్రంలోని కార్పొరేషన్, పురపాలక సంఘం, గ్రామపంచాయతీ, పదవులను బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ తొందరలోనే ఈ రాష్ట్రం అమలు అవుతుందని ఆయన అన్నారు, అంతేకాక ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా కొన్ని దశాబ్దాల కాలం పాటు ఎస్సీలు అనేక పోరాటాలు చేసి 30 సంవత్సరాల పోరాట ఫలితాన్ని ఈ రోజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నల్లమల్ల పులిబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా సభ్యుల ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు, తెలంగాణలో మాదిగలు అన్ని రంగాల వెనుకబడి పోతున్నారని ఉద్యోగ రంగంలో మాదిగలు నష్టపోతున్న తరుణంలో ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను మూడు విభాగాలుగా చేసిందని మొదటగా ఎస్సీ లోని అత్యంత వెనుకబడ్డ 15 కులాలను గ్రూప్ 1 లో చేర్చిందని అదేవిధంగా 18 కులాలను గ్రూప్2లో మరో 26 కులాలను గ్రూప్ 3 లో చేరస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం మాదిగలలో ఆనందం వెల్లువెత్తుతుందని అన్నారు, ఈ రెండు బిల్లులు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శాశ్వతంగా బీసీలు ఎస్సీలు రుణపడి ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, ఎంతో సాహసోపేతమైన ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో తిరుగు లేదని ఆయన జోష్యం చెప్పారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర మంత్రివర్గానికి ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# నీటికోసం వన్యప్రాణుల ఆరాటం


**అచ్చంపేట, నవభూమి :** నల్లమల అడవి పెద్ద పులులు, చిరుతలు, ఎన్నో రకాల వన్య ప్రాణులకు నెలవు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 రెవెన్యూ మండలా ల్లో నల్లమల విస్తరించి ఉంది. ఈ అడవిలో పెద్దపులు లు, చిరుతలు, ఎలుగుబంట్లు, నక్కలు, అడవి కుక్కల వంటి మాంసాహార జంతువులతో పాటు శాఖాహార జంతువులై న సాంబర్, మనుబోతు, చుక్కలదుప్పి, అడవిపందులు, ముళ్లపంది, చౌసింఘాతోపాటు మరెన్నో రకాల వన్య ప్రాణులు జీవిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం 32పులులు, 176 చిరుత పులులు, 250 ఎలుగు బంట్లు, 10వేలకు పైగా ఇతర వన్య ప్రాణులు జీవిస్తు న్నాయి. ఈ జంతువులన్నీ తాగునీటి కోసం తండ్లాడు తున్నాయి. ప్రతీ ఏటా వేసవిలో ఎదురయ్యే నీటి సమ స్యను అధిగ మించేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. 2వేల హెక్టార్లలో ఒక సోలార్ మోటర్‌ను ఏర్పాటు చేసి ఎటూ 4వేల హెక్టార్ల పరిధి వరకు ఆ ప్రాంతంలో సాసర్‌పిట్లకు నీరు అందిస్తున్నారు. స్వచ్ఛంధ సంస్థలు, దాతల సహకారం తో నల్లమల లో సోలార్ పంపులను ఏర్పాటు చేశారు. ఎండుతున్న వాగులు వంకలు నల్లమల అభయారణ్యంలో జీవిస్తున్న జంతువులకు జీవనాధారంగా ఉన్న ఎన్నో వాగులు, వంకలు ఎండి పోతున్నాయి. దీంతో నీరు లభించే ప్రాంతాలకు వన్య ప్రాణులు వెళ్తున్నాయి. అక్కడే మాటువేసిన మాంసాహా ర జంతువులు, వేటగాళ్ల చేతుల్లో చిక్కి మృత్యువాత పడుతున్నాయి. ప్రధానంగా వటువర్లపల్లి సమీపంలోని కానుగుల చెరువు, తుర్కబండల వాగు, కిన్నెరగుండం, జువికాలువ, ధారవాగు, మక్కలేటివాగు, తురముబండ లు, సుద్దబొక్కల వాగు, మేకపోతుగుండం, మల్లెల తీర్థం వాగు, పోగసురువాగు వంటి జలవనరులు ఎండ ల తీవ్రతతో ఎండిపోతున్నాయి. శాశ్వత పరిష్కారానికి కృషి నల్లమల అభయారణ్యంలో వేసవిలో రెండు ప్రధాన సమస్యలు ఎదుర్కొంటున్నాం. అడవులకు నిప్పురాజుకో వడం, వన్యప్రాణులకు నీటి సమస్య, ఈ రెండు సమస్యలను పరిష్కరించుకునేం దుకు క్షేత్రస్థాయిలో మా సిబ్బంది కృషి చేస్తున్నారు. ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగిన తక్షణమే అక్కడికి వెళ్లి ప్రమాదం నివారించేందుకు చర్య లు చేపడుతున్నాం.

### ఘనంగా యాపర్ల జడ్పీ హైస్కూల్

# సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం

- భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దబడుతారు
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్
- కళలు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయి
- బాల్యం నుంచే పిల్లల్లో సంస్కారాన్ని నేర్పాలి





వనపర్తి మార్చి 20(నవభూమి ప్రతినిధి):కళలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయనీ కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాంబాబు,వనపర్తి ప్రజా వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ యల్.మురళీధర్ అన్నారు. బుధవారం రాత్రి పెబ్బేరు మండల పరిధిలోని యాపర్ల జడ్పీ హై స్కూల్ లో జరిగిన 25వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు కళలపై ఆసక్తిని పెంచాలని కళలు వారిలో ఏకాగ్రతను పెంచే ఆలోచనా శక్తిని పెంచుతాయని అన్నారు. అలాగే బాల్యం నుంచే పిల్లల్లో సంస్కారాన్ని నేర్పాలని తద్వారా వారు తమ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దబడుతారని సూచించారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం గ్రామస్తులు అందించిన చేయూతను అతిథులు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ%శ% పార్య పుస్తకాలు,మధ్యాహ్నం భోజనం, దుస్తులు, నోట్ బక్ లు, ఉచితంగా అందిస్తోందని పాఠశాలలను బలోపేత%శ% చేసుకోవడంలో ప్రతి ఒక్కరూ సహరించాలని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల పాదపూజ,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈనాటి కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి,డిసిఇబి సెక్రటరీ యస్. చంద్రశేఖర్, ఎసిజిఇ గణేష్ కుమార్,ఎంఇఒ లు జయరాములు,మద్దిలేటి,శ్రీనివాస్ గౌడ్,ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వరప్రసాద్ రావు,సూర శేఖర్,మహిపాల్ రెడ్డి,నరసింహ గౌడ్,ఈశ్వర్ రెడ్డి,మైనోద్దిన్ గ్రామస్తులు నరేందర్ రెడ్డి, స్వరాజ్యం బాబు, విక్రమ్ గౌడ్,



### ఇఫ్తార్ విందులో పాల్గొన్న

# ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి మార్చి 20(నవభూమి ప్రతినిధి):** మాజీ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ ఆహ్వానం మేరకు గురువారం ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ పండుగ మాసం సందర్భంగా వనపర్తి పట్టణం 22వ వార్డులో మదర్స మజీద్( పాత ఈద్గా మజీద్) లో మాజీ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేయడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొని మైనార్టీ సోదరులకు ఫ్రూట్స్ తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ నక్క రాములు, యాదయ్య, శరవంద, జంపన్న, వినోద్, గోపాల్పేట్ మండలం ఇన్చార్జ్ సత్యశీల రెడ్డి, శ్రీరంగాపురం మండల నాయకులు శ్రీహరి రాజు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మైనార్టీ నాయకులు ఎండి రహీం, ఆయుబ్ ఖాన్, ఇర్ఫాన్, పాషా, రఫీక్, ఖాదర్, లతీఫ్, ఫజల్, ఖాజా, బాబా, జహంగీర్, అస్లాం, సమీర్, నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









## చావా సినిమా ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ





**వనపర్తి మార్చి 20(నవభూమి ప్రతినిధి):** హిందూ హృదయ సామ్రాట్ మరాఠా పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు చత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కించిన దేశభక్తి మూవీ చావా సినిమాను బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీనివాస థియేటర్ లో ఉదయం ప్రదర్శనను సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు, జాతీయ భావాలు గల యువకులకు ఉచితంగా సినిమా ప్రదర్శనను ఏర్పాటు చేయించి, విద్యార్థులతో పాటు సినిమాను వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం తరువాత అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు చత్రపతి శివాజీ మహారాణ ప్రతాప్ శంబాజీ మహారాజ్ లాంటి పోరాటయోధుల చరిత్రలను వక్రీకరించి ముస్లింలు మొగలుల పాలనను చరిత్ర పాఠాలలో చేర్పించి హైందవ పోరాటయోధుల చరిత్రను మరుగున పడేయడం జరిగిందని, చత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంబాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన చిత్రం నేటి యువతీ యువకులలో జాతీయ భావం పెంపొందించే విధంగా అద్భుతంగా సినిమా తీయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చావా మూవీని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేయించి తద్వారా దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా ఆలోచించాలని డిమాండ్ చేశారు. సినిమా వీక్షించిన వారిలో ఓబీసీ మోర్చా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ, ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా అధ్యక్షుడు ఎద్దుల రాజు, మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నవీన్ చారి, ఉందే కోటి అంజి, ఎల్లస్వామి, దుప్పల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు సంబురాలు

**జడ్చర్ల, నవభూమి :** తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు విప్లవాత్మకమైన చర్య అని, అలాగే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంపై కాంగ్రెస్ నాయకులు బుధవారం జడ్చర్లలో సంబురాలు జరుపుకున్నారు. జడ్చర్ల పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మహత్మజ్యోతిరావు పూలే, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. మూసాపేట : అడ్డాకుల మండలం కందూరులో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతో ఎస్సీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మిడ్జిల్ : మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగాళ్ల సురేష్‌మాదిగ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చుతు, మిఠాయిలు పంచిపెట్టారు. నవాబ్‌పేట : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కోయిలకొండ : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విద్యాసాగర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పాలమూరు : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాసు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి హర్షం వ్యక్తం చేశారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో 42శాతం అమలుకు బిల్లుపెట్టి ఆమోదం తెలపటంపై సీఎం రేవంతర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే

- 40 సంవత్సరాల పైబడిన వారు 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి
- పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే విధులు సమర్థవంతంగా నిర్వహించాలి
- వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి







**వనపర్తి మార్చి 20(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ మలక్ పేట్ హైదరాబాద్ జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణ తో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వారి సతీమణి అపర్ణ స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో ఉన్నత అధికారి నుండి హోంగార్డ్స్ వరకు ఈసీజీ, బిపి, షుగర్ పరీక్ష, పల్స్ రేట్, 2డి ఎకో, కంటి, ఎక్సరే, 252 రకాల రక్త పరీక్షలు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉండి శ్రమిస్తారని, వారికి ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమని చెప్పారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. నిత్యం వ్యాయామం చేస్తూ ఎలాంటి రోగాలు దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ కూడా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యా వైద్యంపై ప్రధాన దృష్టి సారించారని కొనియాడారు. అడిగిన వెంటనే వైద్య రంగానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. వనపర్తి జీజీహెచ్ కు, ఎంసిహెచ్ కు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు కు 30 పడకల ఆసుపత్రి, వనపర్తి లో 500 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని, కాబట్టి పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా వైద్య పరీక్షలు









చేయించుకోవాలని, తద్వారా మనకి ఏవైనా రోగాలు వచ్చే అవకాశం ఉంటే ముందుగానే తెలుసుకొని జాగ్రత్త చర్యలు తీసుకోగలుగు తామని చెప్పారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా మిషన్ మధుమేహ, టీబీ వంటి కార్యక్రమాలతో ప్రజలందరికీ పరీక్షలు చేసి వాటిపై ముందస్తుగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శభిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుఅధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నోరకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతా వారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాలలో కల్తీ ఉంటుందని జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్యభద్రతను సద్వినియోగం చేసుకోవాలని, 40 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరు ప్రతిఆరు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. జిల్లా కలెక్టర్ కూడా జిల్లాలో పోలీసు శాఖ బలోపేతానికి ఎంతో సహకారం అందిస్తున్నారని కొనియాడారు. ఏఆర్ విభాగానికి సంబంధించిన హెడ్ క్వార్టర్ నిర్మాణానికి అడిగిన వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేశారని, అదేవిధంగా డిఎస్పి భవనానికి కూడా సహకారం అందించారని తెలిపారు. జిల్లాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి కూడా కలెక్టర్, ఎమ్మెల్యే సహకరిస్తున్నారని చెప్పారు. అందరం కలిసికట్టుగా పని చేస్తే ఏదైనా సాధించగలమని ఎస్పీ పేర్కొన్నారు. జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనిక్, కార్డియాలాజి, ఇఎన్ టి, డెర్మటాలజీ, ఆప్తమాలజీ పీడియాట్రిషన్, డెంటల్ లో అనుభవజ్ఞులైన డాక్టర్లచే పోలీసు అధికారులకు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డీఈకో, రక్త పరీక్షలు, వైద్యపరీక్షలు వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన యశోద ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ డాక్టర్లను ఎస్పీ శాలువతో సన్మానించారు. పోలీసు అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు కలిసి మొత్తం 750 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం పట్ల ఎస్పీ తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు పోలీసు అధికారులు సిబ్బంది ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి ఇంచార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణ, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, వనపర్తి సిఐ కృష్ణ, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పిజె బాబు, డాక్టర్ ఇంద్రనీల్ యశోద హాస్పిటల్ మలక్ పేట్, అసిస్టెంట్ మేనేజర్ శివకుమార్, వైద్యులు, వైద్య సిబ్బంది, వనపర్తి జిల్లా వైద్య సిబ్బంది, జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, హోంగార్డు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.